# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.01-12-2017.**

## మాతృత్వం మరచి పసిపాపను రైవస్ కాలువలో పడేసిన కన్నతల్లి గుర్తింపు

ది.30.11.2017వ తేది సాయంత్రం సుమారు 6 గంటలకు గుర్తుతెలియని 2 నుండి 3 రోజులు కలిగిన ఆడ శిశువు విజయవాడ రూరల్ యమ్.ఆర్.ఓ ఆఫీస్ వెనుక రైవస్ కాలువలో ఉన్నట్లు ప్రజలుచూసి డయల్ 100కు ఇచ్చిన సమాచారం మేరకు వెంటనే గవర్నర్ పేట పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని 3 టీములవారు అన్ని హాస్పటల్‌నందు పుట్టిన ఆడశిశువుల వివరాలను సేకరించి విచారించడం జరిగింది.

ఈ క్రమంలో ఎస్ఐ శ్రీ రవీంద్ర, హెచ్.సి శ్రీ నాయక్ మరియు పిసి లక్ష్మీనారాయణ టీమ్‌వారికి పాత గవర్నమెంట్ హాస్పటల్‌లో కేష్‌షీట్ మరియు సిసి నిడివిని పరిశీలించి కొన్ని ఆధారాలను సంపాయించడం జరిగింది.

జిజిహెచ్ నుండి ది.30.11.2017న 1 గంటకు మరియు 4 గంటలకు ఇద్దరు ఆడ శిశువులని డిచ్చార్జ్ చేసినట్లు మరియు, తల్లి దండ్రుల వివరాలను శేకరించి ఫోన్ చేయ్యడం జరిగింది. మొదట ఎక వ్యక్తికి ఫోన్ చేయ్యగా వారి పాప వివరాలు చనిపోయిన పాపతో సరిపోలేదు. వేరే వారి ఫోన్ నెంబర్‌కి ఫోన్ చేయ్యగా ఎటువంటి సమాచారం తెలియకపోవడంతో వారి అడ్రస్సుల ఆధారంగా, సమాచారం సేకరించి కేసును ఛేదించడం జరిగింది.

విచారణలో..కృష్ణాజిల్లా, నూజివీడు, మీర్జాపురానికి చెందిన ఆకుల దుర్గా తన కుమర్తె అయిన ఆకుల రమ్య తన కుమారుడు ఆకుల వంశీ కూలిపనులు చేసి జీవిస్తారు రమ్య 9వ తరగతి వరకు చదువు కున్నది 2013లో తన మేనమామ శ్రీనుతో వివాహంజరిగింది వీరికి మనస్పార్థలు రావడం వలని వీరిద్దరు విడిపోయినారు, సంవత్సరం క్రితం విడాకులు తీసుకున్నారు. ప్రస్తుతం ఆకుల రమ్య కూలిపనుల నిమిత్తం నూజివీడు మండలం కొత్తపల్లి గ్రామంలో గల శ్రీనివాస హెట్చరీస్ నందు కూలిపని చేస్తుండగా, పనిచేసే చోట రమ్య ఒరిస్సాకు చెందిన ఒక డ్రైవర్‌తో సహజీవనం చేసింది. ఈ క్రమంలో ఒక రోజు రమ్య ఫిట్స్ వచ్చి క్రింద పడిపోవాడం జరిగింది అనంతరం రమ్యను దగ్గరలోని ఆర్.ఎమ్.పి డాక్టర్‌కు చూపించగా గర్భవతి అని రమ్య కిడ్నీకూడా పూర్తిగా పాడైపోయిందని తన తల్లి అయిన ఆకుల దుర్గకు మరియు మామ్మగారైన చోడిశెట్టి రాజ్యలక్ష్మికి చెప్పగా వెంటనే విజయవాడ తీసుకుని వచ్చి విజయవాడ పాత గవర్నమెంట్ హాస్పటల్‌లో ది.25.11.2017వ తేది జాయిన్‌చేశారు. ది.26.11.2017వ తేది ఆకుల రమ్య ఆడ శిశువుకు జన్మనిచ్చినది. ది.30.11.2017వ తేది రమ్య తల్లి దుర్గ డాక్టరును ప్రాదేయ పడి డిచ్చార్జ్ అవుతామని చెప్పి అదేరేజు సాయంత్రం 3.30 గంటల సమయంలో హాస్పటల్ నుండి డిచ్చార్జ్ అయ్యి బయటకు వచ్చి రోడ్డుమీద నడుచుకుంటూ ఆకుల రమ్మ తనకు పుట్టిన పాపను తన చేతులతో పట్టుకుని తుమ్మలపల్లికళాక్షేత్రం మీదుగా పి.ఎన్.బి.ఎస్ వైపు వెళ్ళుతుండగా మార్గ మధ్యలో తన తల్లి మరియు మామ్మలు అయిన ఆకుల దుర్గ, చోడిశెట్టి రాజ్యలక్ష్మీలు రమ్య వాగ్వివాదంజరిగి రమ్య తన చేతిలోని ఆడ శిశువును తుమ్మలపల్లి కళాక్షేత్రం సమీపంకు వచ్చు సరికి వంతెన మీదనుండి రైవస్ కాలువలోకి విసిరి వెళ్ళిపోవడం జరిగింది.

మాతృత్వానికి, కనీస మానవతా విలువలను మరచిపోయి పసికందును నిర్దాక్షిణ్యంగా రైవస్ కాలువలో పడేసి, కాఠిన్యంగా వ్యవహరించిన కన్నతల్లి అయిన ఆకుల రమ్య మరియు తన తల్లి, మామ్మలు అయిన ఆకుల దుర్గ, చోడిశెట్టి రాజ్యలక్ష్మీలను గవర్నర్‌పేట పోలీసులు గుర్తించి, వారిని అదుపులోకి తీసుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా విజయవాడ నగర పోలీస్‌కమీషనర్‌గారు పాప మృతదేహం చూడగాని స్పందించి డైల్ 100కు ఫోన్ చేసి పోలీసులను అప్రమత్తం చేసిన వారికి కృతజ్ఞతలు తెలియజేయడంతోపాటు, అత్యంత తక్కువ సమయంలో కేసును ఛేదించిన పోలీసువారిని అభినందించి తగిన రివార్డులు ఇవ్వడం జరిగింది. పోలీస్ కమీషనర్‌గారు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ఎక్కువగా ఆడశిశువులను ఇట్ల పడవేసిన సంఘటనలు ఎన్నో వెలుగు చూశాయని. ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ఆడ శిశువుల రక్షణ కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని, ఆడశిశువులని సంరక్షించుకొవడం మనందరి బాధ్యత అని తెలియజేశారు.

-- xx --